www.suryaa.com
# సూర్య
18వ వసంతంలోకి
## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 24, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# కోదాడలో ఉచిత లివర్ క్యాంప్



కోదాడ, మేజర్‌న్యూస్ : కాలేయ వ్యాధులను నిర్ల క్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మట్టా రాకేష్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల కేర్ డయాగ్నస్టిక్ అండ్ స్కాన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత లివర్ క్యాం పు కార్యక్రమంలో పాల్గొని రోగులకు ఉచితంగా ఓపి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి మందులను అందించారు. సూర్యాపేట జిల్లాలోనే మొట్టమొదటి సారిగా ఈ ఆర్‌సిపి సౌకర్యంతో ఎస్వీఆర్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ మిగతా 2లో

### అంగరంగ వైభవంగా

# నరసింహ స్వామి విమాన బంగారు గోపురం ఆవిష్కరణ








యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి విమా న బంగారు గోపురం ఆవిష్కరణ వైభవోపేతంగా జరిగింది. స్వామివారి విమాన స్వర్ణ గోపుర మహాకుంభాభి షేక సంప్రోక్షణ మహోత్సవం ఆదివారం ఉదయం 11:54 గంటలకు వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్ పర్యవేక్షణలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారి విమానబంగారు గోపురాన్ని లక్ష్మీనరసింహస్వామికి అంకితం ఇచ్చారు. అంతకు ముందు రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ నుంచి యాదగిరిగు ట్టకు చేరుకున్న సీఎం రేవంత్రెడ్డి గెస్ట్ హౌస్కు చేరుకున్నారు. అక్కడి నుంచి పంచకుండాత్మక యాగం జరిగిన యాగస్థలికి చేరుకొని మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఉత్తర రాజగోపురం నుంచి నేరుగా స్వర్ణ గోపురం పైకి చేరుకున్నారు. ఉదయం 11: 33 నుండి 11 :56 నిమిషాల వరకు సుదర్శన చక్ర మహా కుంభాభిషేక సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం త్రితల రాజ గోపురం నుంచి ఆలయంలోకి చేరుకు న్నారు. ఆలయంలో అర్చకులు వీరికి పూర్వకుంభ స్వాగతం పలికినారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరికి ఈవో స్వామివారి ప్రసాదం చిత్రప టాన్ని అందజేశారు. ఆయన వెంట సీఎస్ శాంతికుమారి, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కుంభం అనిల్ కుమార్రెడ్డి, బాలునాయక్, ఎంపీ చామల కిరణ్ కుమార్రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్...

# కోళ్ల ధరలు డమాల్

- చికెన్ అంటే జంకుతున జనం...
- రూ.230 నుంచి రూ.140కి పడిపోయిన ధరలు
- ప్రాణాల మీదికి వస్తుందని భయపడుతున్న ప్రజలు
- గణనీయంగా పడిపోయిన అమ్మకాలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పౌల్ట్రీకి గట్టిదెబ్బ



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

కోడి మాంసం అంటేనే భయం... భయం... బర్డ్ ఫ్లూ మాంసం ప్రియు లను వణికిస్తుంది. ఆదివారం వచ్చిందంటే చాలు పిల్లలతో సహా కుటుంబ సమేతంగా తక్కువ ధరలకు లభించే చికెన్ ప్రధాన వంటకంగా మార్చుకునేది. బర్డ్ ఫ్లూ కారణంగా కోడి మాంసం తెచ్చుకోవాలంటే జనం హడలెత్తిపోతున్నారు. బాయిలర్ కోళ్లతోపాటు ఫారం కోళ్లు, నాటు కోళ్లలో కూడా బర్డ్ ఫ్లూ తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు గుర్తిస్తున్నారు. చికెన్ అంటే ప్రాణాల మీదకు వస్తుందని జనం భయపడుతున్నారు. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్‌తో కోళ్ల ధరలు డమాలు మన్నాయి. చికెన్ సెంటర్లలో వైరస్ సోకిన కోళ్లను సైతం కోస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. తనిఖీలు చేపట్టి నియంత్రించాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉండటంతో రోగాల బారిన పడిన కోళ్ల నమ్ముతున్నారని ఆరోపిస్తున్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో నీ కోళ్ల ఫామ్‌లో కోళ్లు చనిపోవడంతో పరీక్షల నిమిత్తం హైదరాబాదుకు పంపించగా బర్డ్ ఫ్లూ ఉన్నట్లు నిర్ధారించారు. నేలపట్ల గ్రామంలో 5 కోళ్ల ఫాములు ఉన్నట్లు ఆ గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు నల్గొండ, మిగతా 2లో

# టీజీ సెట్ ప్రవేశ పరీక్షను తనిఖీ చేసిన కలెక్టర్ త్రిపాఠి

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ గురుకులాలలో 5వ తరగతిలో ప్రవేశానికి, అలాగే ఎస్సీ, ఎస్టీ గురుకులాలలో 6, 7, 8, 9 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీల ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన టిజీ సెట్- 2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి బైపాస్ వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహించిన టిజి సెట్ ప్రవేశ పరీక్షను తనిఖీ చేశారు. ప్రవేశ పరీక్షకు మొత్తం 12929 మందివిద్యార్థులను కేటాయించగా, పరీక్షకు 12,503 మంది విద్యార్థులు హాజరయ్యారని, 426 మంది విద్యార్థులు గైర్ హాజరైనట్లు తెలిపారు. 96.71 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజకుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



సూర్య

24-02-2025 సోమవారం

# వి.యస్.ఆర్ పంక్షన్‌హాల్ ప్రారంభం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్‌లోని వన మైసమ్మ దేవాలయం సమీపంలో వంకేశ్వరం గోవర్ధన్ రెడ్డి నూతనంగా నిర్మించిన వి.యస్.ఆర్ పంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిల్యానాయక్, చింతపలి బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ముద్దం జోగయ్య, ముద్దం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాల్ వీటి నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ .సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్లు ,మాజీ ఎంపీటీసీలు, పలువురు నాయకులు, పోలేపల్లి రాంనగర్ ప్రజలు తదితరులు ఉన్నారు. వచ్చిన ప్రముఖులని వంకేశ్వరం స్వప్న .గోవర్ధన్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈరోజు వారి పెళ్లి రోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకటరెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని పలు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ఆశీర్వదించారు. చింతపల్లి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్ర శేఖర్ రెడ్డి, దండేటికార్ ప్రసాద్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్...

*(మొదటిపేజీ తరువాయి)*

సూర్యాపేట జిల్లాలో కూడా కోళ్ల మాంసంతో ప్రజలకు బర్డ్ ఫ్లూ సోకుతుంది అనే భయంతో ప్రజలు చికెన్ కొనుగోలు చేయడం లేదు దీంతో చికెన్ సెంటర్ వ్యాపారులు ఈగలు కొట్టుకుంటున్నారు. ఇటీవల కాలంలో రూపాయలు 230 కిలో ఉండగా ప్రస్తుతం రూ.140 రూపాయలకు విక్రయిస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు. చికెన్ ధరలు తగ్గించినప్పటికీ ప్రజలు కొనుగోలు చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని చికెన్ సెంటర్ వ్యాపారులు పేర్కొంటున్నారు. అధికారులు మాత్రం మాంసాన్ని, గుడ్లను బాగా బాయిల్డ్ చేస్తే ఎలాంటి బర్డ్ ఫ్లూ రాదని చెప్తున్నప్పటికీ ప్రజలు జంకుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బర్డ్ ఫ్లూ కేసు నమోదు కావడంతో నల్గొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు చికెన్ అంటేనే బెంబేలెత్తుతున్నారు. పౌల్ట్రీ ఫామ్ యజమానులు బర్డ్ ఫ్లూతొ తీవ్రంగా నష్టపోతున్నారు. చికెన్ సెంటర్లు గిరాకి లేక వేలవేల బోతున్నాయి. కొంతమంది చికెన్ సెంటర్ వ్యాపారులు గిరాకి లేక మూసివేశారు. ఆదివారం వచ్చిందంటే పెద్ద ఎత్తున చికెన్ కొనుగోలుకు వెళ్లే జనాలు లేక పలు చికెన్ సెంటర్లలో ముగ్గురు నలుగురు తప్ప ఎక్కువ మంది కనిపించలేదు. అదేవిధంగా చికెన్ సెంటర్ వ్యాపారులు కూడా కొనుగోలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏదేమైనాప్పటికీ బర్డ్ ఫ్లూతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# కోదాడలో ఉచిత లివర్ క్యాంప్

*(మొదటిపేజీ తరువాయి)*

హాస్పిటల్‌లో గత ఆరు సంవత్సరాలుగా కిడ్నీ వైద్య రంగంలో సేవలందిస్తూ ఇప్పుడు గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చామని ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు.

# నిరంతర ప్రక్రియగా ఉచిత కంటి వైద్య శిబిరాలు

**– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**– 3వ విడత కంటి వైద్య శిబిరాన్ని తన సతీమణి లక్ష్మితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజవర్గంలో నిరంతర ప్రక్రియగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్, తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపు వచ్చేంతవరకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కి చెందిన శంకరా కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలకు అపురూపమైన స్పందన వస్తోందన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో 324 మందికి కంటి ఆపరేషన్ పూర్తి చేయగా మరో 152 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారన్నారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 110 మంది పేషెంట్లను ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్‌కు తరలించమన్నారు. అనంతరం తన సతీమణి తో కలిసి నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన మహిళలను వృద్ధులను ఆప్యాయంగా పలకరించి మీకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు.

# దశ దినకర్మకు ఆర్థిక సహాయం

**మానవత్వం చాటుకున్న వీరమల్ల సురేష్ గౌడ్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి చెందిన బిజెపి దళిత మోర్చ రాష్ట్ర నాయకులు దుబ్బ జెల్లయ్య ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మండల ఉపాధ్యక్షులు, కొంపల్లి గ్రామ వాసి ఆదిత్య ట్రాన్స్ పోర్ట్ యజమాని, వీరమల్ల సురేష్ గౌడ్ ఆదివారం దశదిన కర్మకు హాజరై దుబ్బ జెల్లయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. తన వంతుగా రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా నాయకులు పగిళ్ళ బిక్షం, బిజెపి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య, మండల దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈదమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ ఈదమ్మ గుడి నిర్మాణానికి ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కల్వకుంట్ల గ్రామం తన నివాసంలో తన వంతు సహాయంగా రూ.50,116/- రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షమయ్య, మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు కుంభం యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొందు రవి, ఇరుగుదిండ్ల బిక్షం, బొందు స్వామి,పులకరం రాములు, మంటిపల్లి శంకర్, శివరాత్రి యాదయ్య, శివరాత్రి వెంకన్న, సింగపంగ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**భవిష్యత్తు అవసరాలను అనుగుణంగా**

# రోడ్డు వెడల్పు నిర్మాణాలు జరగాలి

**– మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి**

**– రోడ్డు వెడల్పు నిర్మాణ పనులపై పలు సూచనలు**

**– మునుగోడు పట్టణంలో వాకింగ్ చేస్తూ అభివృద్ధి పనులు పరిశీలన**

మునుగోడు, మేజర్‌న్యూస్ : భవిష్యత్తు అవసరాలను అనుగుణంగా రోడ్డు వెడల్పు నిర్మాణాలు జరగాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి అధికారులను, కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో ఉదయం వాకింగ్ చేస్తూ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. టౌన్ పోర్షన్‌లో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఎన్ని ఫీట్ల వరకు రోడ్డు వెడల్పు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ వెడల్పు భవిష్యత్తు అవసరాలకు పనికొస్తుందా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రామ్ యాదవ్, యువజన కాంగ్రెస్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి జాలమణి, ఎండీ అన్వర్, జిట్టగోని సైదులు, పందుల సంపత్ తదితరులు ఉన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన పెద్దగోని రమేష్ బుచ్చమ్మల చిన్న కుమార్తె అశ్విని వివాహానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి రూ.20,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు, తల్లిదండ్రులు వివాహానికి హాజరై ఆశీర్వదించి ఆర్థిక సహాయం చేసిన చలమల కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట మునుగోడు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ తదితరులు ఉన్నారు.

### కనుల పండువగా శ్రీరంగాపురం

# అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి 22వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్త జన సమూహంలో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. కాగా వార్షికోత్సవానికి భక్తులు భారీగా హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, ఆలయ కమిటీ అధ్యక్షులు కుర్రి గోపయ్య, ఉపాధ్యక్షులు మల్లు సైదిరెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాసరావు, గౌరవా అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చిత్తలూరి శివయ్య, మల్లు నాగిరెడ్డి, వనపర్తి రామయ్య, మల్లు జగన్నాథరెడ్డి స్థానికులు భక్తులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాజాపేటలో చికెన్ మేళా

రాజాపేట, మేజర్‌న్యూస్ : బర్డ్ ఫ్లూ ప్రబలుతోందనే అపోహల నేపథ్యంలో సోమవారం రాజపేట మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర హేచరీస్ ఆధ్వర్యంలో చికెన్, కోడిగుడ్డుతో చేసిన చేసిన ఆహార పదార్థాలను ఉచిత పంపిణీ చేస్తున్నామని చికెన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు నెమిల నరేష్ గౌడ్ తెలిపారు. సాయంత్రం 4గంటల నుండి7 గంటల వరకు ఎస్బిఐ బ్యాంకు పక్కన స్వాతి చికెన్ సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేశామని తెలిపారు.

# దాతృత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన (లారీ డ్రైవర్) దేశగోని వెంకటేష్ గౌడ్‌కు గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోయిన విషయం తెలుసుకున్న టెన్త్ క్లాస్ 2003-2004 పూర్వ విద్యార్థులు తమకు ఆర్థిక సహాయం 55,000/- వేల రూపాయలను వెంకటేష్‌కు అందజేశారు.అనంతరం పదవ తరగతి 2003-2004 పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దేశగోని వెంకటేష్ మాతోపాటు చదువుకున్న రోజుల్లో చాలా హుషారుగా చలాకిగా అందరితోటి ఉత్సాహంగా ఉండేవాడు. రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంఏ ఖదీర్, ఆలే చిరంజీవి, లింగస్వామి, రవి, మహేందర్ రెడ్డి, సుధాకర్, రవి, నరేష్, రాజశేఖర్, శ్రీశైలం, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**- పిట్టల బాలరాజు**



భువనగిరి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంల భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ సేవాదళ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో రావడానికి కాంగ్రెస్ సేవల నాయకులు కార్యకర్తలు కృషి చేసినరన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఎలక్షన్లలో కాంగ్రెస్ సేవల నాయకులు కార్యకర్తలు ముందుండి కాంగ్రెస్ పార్టీకి అధికారం తీసుకురావడానికి దోహదం చేస్తామని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రతి నెల చివరి ఆదివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరపాలని రాష్ట్ర సేవాదళ్ నిర్ణయించిందని చెప్పారు. గడిచిన 14 నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్లు ఉచిత కరెంటు రుణమాఫీ ఏకైకాలంలో రెండు లక్షలు అలాగే గడిచిన సంవత్సరంలో 50వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవేశ్ చిస్తి, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి తయర్, పట్టణ ఇంచార్జ్ సోమ రవీందర్ రెడ్డి, మహిళ జిల్లా అధ్యక్షులు సప్పిడి శిరీష, సామల రవీందర్, పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరీ ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి కరీం, ఐఎన్‌టియుసి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తోరణ పూజ

భువనగిరి, మేజర్‌న్యూస్ : యదాద్రి తిరుమల దేవస్థానం శ్రీ స్వర్ణగిరి మహాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నాల్గొవ రోజైన ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి



నిత్యారాధనలు పూర్తి చేశారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ మాన్ మానేపల్లి రామారావు ద్వార తోరణ పూజ నిర్వహించి యాగశాల ప్రవేశం నిర్వహించారు. ఆలయంలోని యాగశాలలో చతుస్థానార్చన మూర్తి కుంభ హెూమములు నిర్వహించారు.

# పల్లె పల్లెకు వైద్యం 117వ క్యాంప్



భువనగిరి, మేజర్‌న్యూస్ : 23.02.2025 ఆదివారం భువనగిరి మండల పరిధిలోని పల్లె పల్లెకు వైద్యం 117వ ఉచిత వైద్య శిబిరము భువనగిరి పట్టణంలోని ప్రముఖ ప్రైవేట్ వైద్యశాల ఆర్కే ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజకుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆరోగ్యం విషయంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలు వివరించారు. వ్యాధులు రాకుండా గ్రామంలో ప్రబలకుండా, అందుకు ముందస్తుగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 150 మంది గ్రామ ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించుకున్నారు. వారికి కావలసిన ఆరోగ్య పరీక్షల నిర్వహించి ఆరోగ్య పరీక్షలు ఉచితముగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోద సంపత్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దశ దిన కర్మకు ఆర్థిక సహాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి చెందిన బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు దుబ్బ జెల్లయ్య ఇటీవల అకాల మరణం చెందారు. ఆదివారం దుబ్బ జెల్లయ్య దశదిన కార్యక్రమానికి మునుగోడు మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మండల బిజెపి పార్టీ తరుపున రూ.20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా నాయకులు పగిళ్ళ బిక్షం, బిజెపి నియెజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య, మండల దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య తదితరుల పాల్గొన్నారు.



సూర్య

24-02-2025 సోమవారం

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 286వ జయంతి





హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం శ్రీ చైతన్య ఫంక్షన్ హాల్ నందు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, స్థానిక నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, గిరిజన నాయకులతో కలిసి పాల్గొన్న నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి.కోటిరెడ్డి సేవా లాల్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి, భోగ్ బందర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజనుల ఉద్ధరణ కోసం, సంతు సేవా లాల్ చేసిన కృషి, ఏనలేనిదని, ఆయన బాటలో గిరిజనులు ఐక్యతతో నడవాల న్నారు. గిరిజన సామాజిక వికాసానికి కృషి చేసిన సంత్ సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని, సంతు సేవాలాల్ మార్గం అందరికీ ఆచరణీయమని, అహింస మార్గాన్ని సూచించిన శాంతి పరస్పర సహకారం కోసం కృషి చేశారన్నారు. చెడు అలవాట్లను దూరంగా ఉండాలని చెప్పిన గొప్ప మనిషి సంతు సేవాలాల్ అని, ప్రతి తండాలలో మారుమూల గూడెంలలో వారి ఆశయాలను తీసుకపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ అల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు భాస్కర్ నాయక్, గిరిజన నాయకులు భగవాన్ నాయక్, రామచంద్ర నాయక్, బాబురావు నాయక్, శంకర్ నాయక్, స్కలాబ్ నాయక్, సక్రు నాయక్, రమవత్ రవి కుమార్ నాయక్, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, గిరిజన నాయకులు, గిరిజన మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# నిశ్చితార్థానికి హాజరైన బుసిరెడ్డి పాండురంగారెడ్డి


హాలియా, మేజర్‌న్యూస్ : బుసిరెడ్డి మట్టారెడ్డి పుత్రిక నిషితా రెడ్డి నిశ్చితార్ధ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అనుముల మండలం చింతగూడెం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి బుసిరెడ్డి మట్టారెడ్డి పుత్రిక నిషితా రెడ్డి నిశ్చితార్ధ వేడుక అంగ రంగ వైభవంగా జరిగింది. నల్గొండ మనోరమ హొటల్ నందు నిషితా రెడ్డి నిశ్చితార్ధ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, షేక్ ముస్తాఫ, కంచర్ల విజయేందర్ రెడ్డి, కంచర్ల లక్ష్మారెడ్డి, కంచర్ల యాదగిరి రెడ్డి,బుసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బుసిరెడ్డి నరసింహారెడ్డి, బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, దేవరకొండ ఆర్.డి.ఓ రమణారెడ్డి, గజ్జల శివారెడ్డి, అనుముల కోటేష్, వంగాల భాస్కర్ రెడ్డి, పోలోజు రమేష్ చారి, ఇస్రం లింగస్వామి, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, కోడుమూరి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## మండల విద్యాధికారి గురువారావు





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : విద్యార్థి ఉన్నతస్థాయి ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని చౌటుప్పల్ మండల విద్యాశాఖ అధికారి ఈ.గురువారావు అన్నారు. శనివారం రాత్రి చౌటుప్పల పురపాలక కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందుగల శ్రీ చైతన్య పాఠశాల "ఉత్కృష్ట ఉత్సవ్" అనే దానిపై ప్రథమ వార్షికోత్సవం శనివారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల మండలశాఖ విద్యాశాఖ అధికారి ఈ. గురువారావు, శ్రీ చైతన్య విద్యాసంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తల్లూరి సతీష్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు బన్స్ శ్వేత వార్షికోత్సవం సంబంధించిన చదివి వినిపించారు. ఆమె సమక్షంలో విద్యార్థులు చిన్నారులు దేశభక్తి ఉట్టిపడేలా వేషధారణలో, సంస్కృతి సాంప్రదాయాల విలువలను కాపాడే విధంగా ప్రదర్శనలు ప్రాంగణంలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల మండల విద్యాశాఖ అధికారి ఈ.గురువారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల నిరంతరం పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. నేటి విద్యార్థులలో పఠణ శక్తి కనుమరుగవుతుందని అన్నారు. అంతర్జాలంపై ఉన్న ఆసక్తి పుస్తక పఠణం వైపు చూపడం లేదని తెలిపారు.విద్యార్థికి దూరం చేసి పుస్తకాన్ని దగ్గర చేసే విధంగా చూడాలని తెలిపారు. విద్యతోపాటు, నైతిక విలువలు,వినయ విధేయతలు నేర్పించాలని తెలిపారు. చెడు అలవాట్లను పారద్రోలి మంచివైపు అడుగులు వేసే విధంగా చూడాలని కోరారు. విద్యార్థికి తల్లిదండ్రులు మొదటి గురువు అయితే తరువాత ఉపాధ్యాయులే గురుతర బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. అన్ని రంగాలలో విద్యార్థులు నైపుణ్యత పెంచడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని గుర్తుచేశారు. కష్టపడితే ప్రతి విజయం నీ సొంతమవుతుందని తెలిపారు. జీవితమంటే పరీక్ష కాదు జీవితంలో పరీక్ష అంటే ఒక భాగం అని అన్నారు. చదివే విషయంలో ఉదయం సమయంలో చదివితే సరైన లక్ష్యాలను చేకూరవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తల్లూరి సతీష్ మాట్లాడుతూ చౌటుప్పల్ పాఠశాల నుండి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచే విద్యార్థులు ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి విద్యార్థికి సమస్య తలెత్తుతుంది పరిష్కారం దిశగా తల్లిదండ్రులు పిల్లలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలతో సమయం వృధా చేయకుండా, అంతర్జాలంలో ఆడే ఆటలపై, ఉన్న శ్రద్ధ చదివే విషయంలో ఉడదంలేదని అన్నారు.దండించైనా కోపించైనా విద్యార్థుల యొక్క భవిష్యత్ కి సరైన బాటలు వేయాలని తల్లిదండ్రులను సూచించారు. శ్రీ చైతన్య పాఠశాలలో వార్షిక సంవత్సరంలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,హాజరులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్యఅతిథులచే మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల రీజినల్ ఇంచార్జ్ మన్నె వెంకట్ రెడ్డి,ఎన్ రవీందర్ రెడ్డి,హై స్కూల్ జోనల్ కోఆర్డినేటర్ ఏ రఘువంషి, ప్రైమరీ స్కూల్ జోనల్ కోఆర్డినేటర్ పెద్దలంక కామేశ్వరి, చౌటుప్పల్ పాఠశాల డీన్ బొమ్మకంటి దుర్గాప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కొండ గోపిచంద్, ప్రైమరీ స్కూల్ కోఆర్డినేటర్ జెల్లా పరమేశ్వరి శ్రీ చైతన్య విద్యాసంస్థల జోన్ సంబంధించిన వివిధ ప్రిన్సిపల్స్,డిన్స్ తల్లిదండ్రులు విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### మన్నే వారి పంపు గ్రామంలో

# డ్రైనేజీ నీళ్లతో పంట పొలాలకు సాగునీరు

**- ఎమ్మెల్యే కుంభం కొబ్బరికాయలు కొడితే మురిసిపోయిన రైతులు**

**- నేడు ఎండిపోయిన పంట పొలాలను చూసి ఏడుస్తున్నరైతులు !**

భువనగిరి, మేజర్‌న్యూస్ : అమాయకపు మాటలతో మోసపూరితమైన వాగ్దానాలతో, శాసనసభ ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ప్రజలకు అనేక హామీలను ఇచ్చి, నేడు భువనగిరి నియోజకవర్గ రైతన్ననికి సాగునీరు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం లోని వనపర్తి చెక్ డాం వద్ద పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి, రెండు నెలల కావస్తున్న అన్నిటికి సాగునీరు అందించలేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు క్షమించరు అని రైతులు వాపోతున్నారు. భువనగిరి మండల పరిధిలోనిమన్నె వారి పంపు గ్రామంలో ఒక రైతు తన పొలానికి సాగునీరు లేక మోరి నీళ్లతో పొలానికి నీరు పెడుతున్నాడు. రైతులకు కాలేశ్వరం నుంచి వచ్చే నీరుతో భువనగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని, భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ని చూసి మురిసిపోయిన భువనగిరి నియోజకవర్గ రైతులు, రెండు నెలలు కావస్తున్న సుక్క నీరు లేక ఎడారిగా మారిన పంట పొలాలు మరియు వడపర్తి, హనుమాపురం, మన్నె వారి పంపు, తాజ్పూర్, గూడూరు రైతుల పంట పొలాలు సగానికి పైగా ఎండిపోయి, నష్టపోతున్న రైతులు ఒకవైపు, గిట్టుబాటు ధర రాక, రైతు భరోసా లేక, రైతు రుణమాఫీ కాక, మండలంలోని ఏ రైతును కలిసిన, అడిగిన వారి కళ్ళల్లో నీళ్లు తప్ప మరొకటి లేదు అని తెలుస్తుంది, అవస్థలు పడుతున్న భువనగిరి నియోజకవర్గ రైతులు మన్నె వారి పంపు గ్రామంలో మోరి నీళ్లతో పొలం తడుపుతున్న రైతులు, ఇట్లాంటి పరిస్థితి పగవాడికి కూడా రావద్దు అంటున్న రైతులు, ప్రజా పాలనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు తెస్తామని నమ్మ బలికిన నాయకులు రైతులను ఆదుకుంటారా..! నట్టేట ముంచుతారా.!! చూడాలి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.





# పూల రవీందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంఘాల జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు చక్రహరి రామరాజు అన్నారు. ఆదివారం జ్యోతిబాపూలే బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో అన్ని బిసి కులాల అధ్యక్షులతో విలేకరుల సమావేశము జరిగినది. ఈ విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల అధ్యక్షులు అందరూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పూల రవీందర్‌కి సంపూర్ణ మద్దతు తెలియజేసినారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చక్ర హరి రామరాజు మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ఏ రాజకీయ పార్టీ మద్దతు లేకుండానే బహుజన వాదం మీదనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నిక బహుజనవాదానికి ఆధిపత్య కులాలకు మధ్య జరుగుతున్న ఎన్నిక అని దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన అత్యధిక జనాభా ఉన్న వెనుకబడిన వర్గాలు చట్టబద్ధమైన రిజర్వేషన్లు లేక రాజకీయ ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ రంగాల్లో వివక్ష తకు గురవుతూనే ఉన్నారు. 10 శాతం లేని ఆధిపత్య కులాలకు 90 శాతం ఉన్న మనం ఎన్నికలలో వారికి ఓటేసి గెలిపించి వారి ముందు చేతులు కట్టుకొని నిలబడుతున్నాము ఇది మారాలి మన ఓటు మనమే వేసుకొని మనమే గెలిచి మనమే రాజ్యాధికారాన్ని పొందాలి అలా జరగాలంటే మన ఓటు మనమే వేసుకోవాలి ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు సాధారణ ఓటర్లు కాదు ఉపాధ్యాయులు మేధావులు సమాజానికి దిక్సూచి లాంటివాళ్ళు మీ ఓటు ఈసారి రాష్ట్రంలో రాజకీయంగా పెను మార్పులు తెచ్చే అవకాశం ఉంది మనం ఎంతో మన వాటా అంత కావాలనే నినాదంతో ముందుకు పోదాం బహుజనుల ప్రతినిధిగా నిలబడుతున్న పూల రవీందర్‌ని గెలిపించి బహుజన వాదాన్ని



నిలబెడదాం ఇది ఆత్మగౌరవ పోరాటం పూల రవీందర్ నల్గొండ వాసి ఎల్లప్పుడూ మనకు అందుబాటులో ఉండే వ్యక్తి టీచర్ల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి గతంలో ఎమ్మెల్సీగా చేసి ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి రావడానికి కృషి చేసిన వ్యక్తి అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్గా ఉండి సకలజనుల సమ్మెలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తి ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఉన్న ఉపాధ్యాయులందరూ తప్పకుండా పూల రవీందర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి బహుజన వాదాన్ని మరియు మన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు కంది సూర్యనారాయణ, కోశాధికారి నల్ల సోమ మల్లన్న, సీనియర్ ఉపాధ్యక్షుడు కేశ బోయిన శంకర్ ముదిరాజ్, నకిరేకంటి కాశయ్య గౌడ్, పసుపులేటి సీతారాములు, జె.ఆదినారాయణ, వాసుదేవుల వెంకటనరసయ్య, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక





చింతపల్లి, మేజర్‌న్యూస్ : మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గా అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం చింతపల్లి మండలం పీకే మల్లెపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గాలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం లావణ్య చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నీరంజన్, మహేందర్, అమర్నాథ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. శనివారం తాండూర్ ఎమ్మెల్యే. మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఈరోజు ఆదివారం చివరి రోజు సంగారెడ్డి ఎమ్మార్వో పర్వీన్ షేక్ దంపతులు దర్గాను దర్శించుకున్నారు. భక్తజన సందోహంతో దర్గా పరిసరాలు నిండిపోయినాయి. గత మూడు రోజుల నుంచి చింతపల్లి పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. చింతపల్లి ఎస్సై బి.యాదయ్యను దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దర్గా ముత్తావలి షేక్. చాంద్ పాషా, చైర్మన్ కె.వి.రమేష్ రాజు, దర్గా కమిటీ సభ్యులు. సయ్యద్ పాషా, యూసుఫ్ పాషా, షరీఫ్ పాషా, దర్గా కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఉర్సు ఉత్సవాలలో భాగంగా మూడు రోజులు ఘనంగా నిర్వహించారు. కొండపైన మక్కా మహేశ్వర స్వామికి కళ్యాణంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉర్సు ఉత్సవాలు, మక్కా మహేశ్వర స్వామి కళ్యాణం ఒకేసారి నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత అని గ్రామస్తులు తెలిపారు.

# ఆంజనేయ స్వామి ఆరాధనతో శక్తి, ధైర్యం, బలం చేకూరుతుంది

**- మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి**

**- భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నిజరూప దర్శనం**

**- పాల్గొన్న ఎంపి రఘువీర్, ఎమ్మెల్యే జైవీర్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి**

**- స్వామివారిని దర్శించుకున్న 15000 మంది భక్తులు**



హాలియా, మేజర్‌న్యూస్ : ఆంజనేయ స్వామి ఆరాధనతో ప్రతి ఒక్కరిలో శక్తి, ధైర్యం, బలం చేకూరుతుందని, వారు రామునికి శిష్యునిగా వజ్ర సంకల్ప బలం కలిగిన వ్యక్తిగా ప్రత్యేకతను చాటుకున్నారని మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, స్వామివారి నిజరూప దర్శనం కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ తాను 15 సంవత్సరాల వయసులోనే ఆంజనేయ దండకం చదివే వాడినని చెట్లు, పొదల్ల నుంచి నడుచుకుంటూ అనుమల వెళ్ళేటప్పుడు అర్ధరాత్రి కూడా స్వామివారికి మొక్కి ధైర్యం తెచ్చుకొని వెళ్లే వాడిననీ తన పాత జ్ఞాపకాలు గుర్తు చేశారు. ఆనాడు ఒక గుడిసె ఇక్కడ లేదని ఎడమ కాలువ తవ్వకాలలో ఆంజనేయ స్వామి విగ్రహం లభ్యమైతే స్వామిని ఎండలో, తర్వాత చెట్టు కింద, అటు తర్వాత ప్లాట్ ఫామ్ ఉన్న నాటి నుంచి  పట్టణం దినదినాభివృద్ధి చెంది ఒక్క ఇల్లు లేని స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు ఎదిగిన మాదిరిగానే ఆంజనేయస్వామికి కూడా ఆ స్థాయిలోనే ఆరు నెలల్లోనే గుడిని నిర్మించడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మికత ద్వారానే మనస్పర్ధలు లేకుండా మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందన్నారు. నంది వెలుగు బాలాజీ గురుకుల్ స్వామి, రేపల్లె, సపతి ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్ణాహుతి, సంప్రోక్షణ నిర్వహించి అనంతరం స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కలగజేశారు. ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి స్వామి వారిని దర్శించుకుని అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అతిథులను, ప్రధాన దాతలను ఆలయ పాలక మండలి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. హనుమాన్ ఉపాసకుడు ఎం.ఎస్ రామారావు మనవడు డాక్టర్ శ్రీనివాస్ స్వామి హనుమాన్ చాలీసా గురించి వివరించారు. భారీగా తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలక మండలి క్యూ లైన్లను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం కల్పించారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు సుమారు 15000 మంది అన్న ప్రసాదం స్వీకరించి వెళ్లారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో డప్పు వాయిద్యాలు, కోలాటాల నడుమ స్వామి వారి శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ చైర్మన్ మేడిపల్లి మోహన్ రావు, వ్యాపారవేత్త చిట్టిపోల్ యాదగిరి, ప్రముఖులు కాకునూరి నారాయణ గౌడ్, మలిగిరెడ్డి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, మన్నెం రంజిత్ యాదవ్, చింతల చంద్రారెడ్డి, రంగా శ్రీకర్, నకిరేకంటి రామ్మూర్తి, సోమ నరసయ్య, అల్లంపల్లి నరసింహ, విరిగినేని రామ్ రహీం, పేలపూడి బాలకృష్ణ, గౌని రాజ రమేష్ యాదవ్, వీరమల శ్రీనివాస్, కుకడపు రమేష్, మహేందర్, కార్యదర్శి వర్గాల సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, వెంపటి శ్రీనివాస్, నిమ్మల లక్ష్మారెడ్డి , కాకునూరి చిన్న నారాయణ, రామాంజిరెడ్డి, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, నేర్మటి వెంకటరెడ్డి,  వీరమల్ల కృష్ణయ్య, తరి రాము, నులక వెంకట్రెడ్డి, కోమ్మనబోయిన చంద్రశేఖర్, సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ,మిట్టపల్లి శ్రీనివాస్, బందిలి పెద్ద సైదులు, చెన్నయ్య, మంచుకొండ శ్రీనివాస్, రాజు, గోవిందు, బాలరాజు, పాండు నాయక్, మధు, భాస్కర్ రెడ్డి, బచ్చు వెంకన్న, శ్రీనివాస్, పూజారులు రమణ శర్మ, మురళీ శర్మ, వెంకటాచార్యులు, భీష్మాచారి ఆంజనేయ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అరవింద్ షో రూమ్ ఏర్పాటు అభినందనీయం

## గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలో అర్వింద్ షో రూమ్ ఏర్పాటు చేయడం అభినందీయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ద అరవింద్ షోరూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నాణ్యమైన వస్త్రాల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా వినియోగదారుల అవసరాల మేరకు పట్టణంలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వినియోగదారులకు కావాల్సిన ఆధునిక కాలానికి అనుగుణంగా పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ నల్గొండ పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు కార్ర్యమంలో నల్గొండ మాజీ  మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్  పాశం రాంరెడ్డి, మాజీ  వైస్ చైర్మన్ అబ్బ గోనీ రమేష్ గౌడ్, సంపత్ రెడ్డి, ఖయ్యూం బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ నెల-సమ్మర్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాకు మెరుగైన చర్యలు

## డి విజనల్ ఇంజినీర్ టి. సుధీర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు రంజాన్ నెల ఉపవాసాలకు, సమ్మర్‌నుదృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సిటీ -7 మెహిదీపట్నం డివిజన్‌లోని 10 విద్యుత్ సెక్షన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందని టిజిఎస్‌పిడిసిఎల్ సిటీ -7 మెహిదీపట్నం డివిజన్ ( ఆపరే షన్ )డివిజనల్ ఇంజినీర్ టి. సుధీర్ తెలిపారు. ఈ మేరకు ఆయన రేతిబౌలిలోని తన కార్యాలయంలో "మేజర్‌న్యూస్"కు రంజాన్-సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను వివరించారు. రంజాన్-సమ్మర్‌లో విద్యుత్ సరఫరాలో ఏలాంటి అంతరాయం కలిగితే,అందుకోసం ప్రత్యేకంగా కొంతమంది సిబ్బందికి స్పెషల్ డ్యూటీలు వేయడం జరిగిందని,వారు 24 గంటలపాటు విధుల్లో అందుబాటులో ఉండి, సమస్యను వెంటనే పరిష్కరిస్తారని,అత్యవసరంగా విద్యుత్ సమస్యలు నెలకుంటే,వెంటనే "డయల్ 1912"కు ఫోన్ చేయాలని డివిజనల్ ఇంజినీర్ తెలిపారు. ఇప్పటికే తమ సిబ్బంది సబ్ స్టేషన్లను మెయింటెన్స్ చేసి,ఓవర్ లోడ్ సమస్యలపై ముందు జాగ్రత్తగా తగిన చర్యలను తీసుకుంటున్నామని,ట్రాన్స్‌ఫార్మర్లవద్ద ఓవర్ లోడ్ సమస్యలు తలెత్తుతున్న 100 కె.వి.స్థాయినుంచి 500 కె.వి. స్థామర్థ్యం కెపాసిటీని పెంచడం జరిగిందన్నారు. ఇప్పటికే ట్రాన్స్‌ఫార్మర్లవద్ద,విద్యుత్ హెచ్.టి.లైన్ వైర్ల,ఎల్.టి. లైన్‌ల వైర్లవద్ద,ట్రాన్స్‌ఫార్మర్ల జంపర్లవద్ద పేరుకుపోయిన చెట్ల కొమ్మలనుకూడ నరికివేయడం జరుగుతుందన్నారు. రంజాన్ మాసం దృష్ట్యా మసీదులవద్దనున్న ట్రాన్స్‌ఫార్మర్లవద్ద ఓవర్ లోడ్ సమస్యలవల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే,అత్యవసరంగా ఆ ప్రాంతవాసులు విద్యుత్ సమస్యలకు గురికాకుండ ఉండేందుకుగాను ప్రత్యేకంగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసి,విద్యుత్ సరఫరాను వెంటనే మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాత అపార్టుమెంట్‌వాసులు 20 కె.వి.సామర్థ్యం విద్యుత్ వినియోగం పెరిగితే వ్యక్తిగత ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకోవాలి..... హైదరాబాద్ సిటీ-7 మెహిదీపట్నం డివిజన్‌లోని 10 విద్యుత్ సెక్షన్లల పరిధిలోగల పాత అపార్టుమెంట్‌వాసులు గతంలో తక్కువ విద్యుత్‌ను వినియోగించడ ంతో, అప్పట్లో తక్కువ కెపాసిటీ మేరకు విద్యుత్‌ను సరఫరా చేసేవారమని, అపార్టుమెంట్లవాసుల విద్యుత్ వినియోగం 20 కె.వి.కి పైగా విద్యుత్‌ను వినియోగించేవారని,మారుతున్న కాలానికి అనుగుణంగా గృహెపకరణల వస్తువుల వినియోగం పెరడంతో,కిలోవాట్ సామర్థ్యంకూడ పెరిగిపోతున్న నేపథ్యంలో ,తప్పని సరిగ్గా అదనంగా వ్యక్తిగతంగా మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకుని, తమ సిబ్బందికి సహకరించాలని డివిజనల్ ఇంజినీర్ టి. సుధీర్ అభ్యర్థించారు. వ్యక్తిగత ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అపార్టుమెంట్‌వాసులు కేవలం ఏస్టీమేట్ డబ్బులు కడితేచాలు,మిగతా వాటన్నింటి ఖర్చులను విద్యుత్ సంస్థ భరించి,అదనంగా వ్యక్తిగత ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తుందని,వ్యక్తిగత ట్రాన్స్‌ఫార్మర్‌వల్ల అటు అపార్టుమెంట్‌వాసులకు, ఇటు స్థానిక ప్రజలకుకూడ విద్యుత్ సమస్యలు తలెత్తకుండ ఉంటుందని, ఈవిషయాన్ని పాత అపార్టుమెంట్ వాసులు గమనించి,ఏస్టిమేట్ డబ్బులుకట్టి,అదనంగా వ్యక్తిగత ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకుని,విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం కలుగకుండా నిరంతరం విద్యుత్‌ను పొందవచ్చని డి.ఈ. టి. సుధీర్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల సవరణ బిల్లుని విత్ డ్రా చేసుకోవడం హర్షనీయం



హయత్ నగర్, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల సవరణ బిల్లు (2025)ని విత్డ్రా చేసుకోవడం హర్షనీయమని లాయర్స్ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ ఎల్బీనగర్ లోని లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం న్యాయవ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకురావడం కోసం అడ్వకేట్ అమెండ్మెంట్ యాక్ట్ 2025 చేయడం జరిగిందన్నారు. ఈ యాక్టులో న్యాయవాదులకు న్యాయమూర్తులకు అదేవిధంగా న్యాయవ్యవస్థకు చాలా పరిమితమైనటువంటి అధికారాలని, స్వయం ప్రతిపత్తిని తగ్గించే విధంగా ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా మా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్, అనేక న్యాయవాద సంఘాలు ఈ బిల్లు మార్చుకోవాలని సూచనలు తెలిపారు. దేశవ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అదే విధంగా అనేక న్యాయవాద సంఘాలు కూడా వ్యతిరేకించాయన్నారు అందుకు అనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని, న్యాయవాదుల యొక్క అభిప్రాయాలని గౌరవిస్తూ ఈ బిల్లును విత్ డ్రా చేసుకున్నట్టుగా ప్రకటించడం హర్షనీయమన్నారు.

# విశ్వకర్మలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలి

- రాజ్యాధికారం దిశగా పయనించాలి
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ డైమండ్ జూబ్లి సెలబ్రేషన్స్‌లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆర్థిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడిన విశ్వకర్మ ( విశ్వబ్రాహ్మణులు ) రాజ్యాధికారం దిశగా పయనించాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పిలుపునిచ్చారు. ఒరిస్సా రాష్ట్రంలోని పూరిలో జరుగుతున్న అఖిల భారత విశ్వకర్మ మహాసభ డైమండ్ జూబ్లి సెలబ్రేషన్స్ కార్యక్రమంలో కౌలె జగన్నాదం నాయకత్వంలో 25 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతినిధుల సమావేశంలో జగన్నాదం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కమిటి ఏర్పాటు చేసిన రెండు సంవత్సరాల లోపల రాష్ట్రంలోని 32 జిల్లాలో జిల్లా, మండల కమిటీలు వేసి మహాసభను విస్తృతం చేశామన్నారు. విశ్వకర్మలు రాజకీయంగా ఎదగాలన్న సంకల్పంతో వారి లో రాజకీయ చైతన్యం తీసుకురావడం తో పాటు ఎన్నికల్లో ప్రజాప్రతినిదులుగా పోటీ చేశామని తెలిపారు. మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా విశ్వకర్మలు కూడా ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని, తద్వారా రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని ఈ సందర్భంగా జగన్నాదం సూచించారు.

# చింతల్‌కుంటలో టు వీలర్, ఆటోమొబైల్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

- హాజరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుంటానని హామీ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం టు వీలర్ మెకానిక్, ఆటోమొబైల్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమావేశం ఆదివారం చింతల్‌కుంటలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై కార్మికులకు అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతానన్నారు. కార్మికుల కోరిక మేరకు అసోసియేషన్ కోసం స్థలం విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, సభ్యులు నరేందర్‌రెడ్డి, దంటిక నర్సింహ్మా యాదవ్, ప్రసాద్, దామోదర్‌గౌడ్, అజయ్, షేక్ షరీఫ్, హెచ్‌బిసిఎల్ కంపెనీ సభ్యులు సురేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# 'విజయమాధవి'జాతీయ నృత్యవేడుక!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃవిజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ వ్యవస్థాపకులు నృత్యగురువు విజయమాధవి, విధిసాయిజ - ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సంప్రదాయ నృత్య,సంగీత వేడుకను నిర్వహించారు. రాందాసు తేజావత్ (అడిషినల్ డీసీపీ, ఈస్ట్ జోన్,ట్రాఫిక్), నటి రాగిణి, నటి జ్యోతిరెడ్డి, హెల్త్‌ఫిట్‌నెస్ మోటివేటర్ అనుప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. 13మంది నృత్యగురువులు అతిథులుగా హాజరయ్యారు. గురువులను, వారి శిష్యబృందాన్ని సంస్థ ఘనంగా సత్కరించింది. డా.విమలనీలం, పి.హర్షితనాగిని, కే.విహారిక సాయిగౌడ్, జీ.శ్రీలత, డి.జయలక్ష్మి శ్రీనివాస్,మైత్రి దినకరణ్,ఎస్.శ్రీరెడ్డి, మంథామాధవీశర్మ,ఎం .పుష్పమూర్తి,వెలివేటి కాత్యాయినిశర్మ, కే.చెలియమనికంఠ ,యండమూరి తులసీ నృత్యగురువుల పాల్గొన్నారు.బాలల నృత్యాలు స్ఫూర్తివంతంగా సాగాయి. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి.

# తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్‌గా హరిత పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ నూతన డైరెక్టర్‌గా హరిత పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో టిఎన్‌జిఓస్ వాణిజ్య పన్నుల శాఖ సెంట్రల్ యూనియన్ యూనిట్ అధ్యక్షులు రహమత్‌అలీ,అసోసియేట్ ప్రెసిడెంట్ హరిప్రసాద్,కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావుల యూనిట్ ప్రతినిధి బృందం ప్రత్యేకంగా నూతన డైరెక్టర్ హరితనుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు.

# కాకతీయ పాఠశాలలో జ్ఞానోదయ ప్రదర్శన




సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాకతీయ పాఠశాల ఆధ్వర్యంలో వివిధ రకాల జ్ఞానోదయ ప్రదర్శన నిర్వహించారు. అందులో భాగంగా 5వ తరగతి చదువుతున్న ఏ. హర్షిత సైన్స్ ఫేర్ నక్షత్ర మండలంపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జియాగూడ ఇమాంపురాలో నవ భారత సంఘం ఆధ్వర్యంలో ఉచిత జాబ్ మేళా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మేజిక్ బస్ లివర్‌హుడ్ సెంటర్ సౌజన్యంతో ఆదివారం ఉదయం జియాగూడ ఇమాంపురాలోని కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమాన్ని మధిర సత్యనారాయణ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇమాంపురాలో ఎందరో నిరుద్యోగ యువతీ,యువకులు ఉన్నారనివారు జాబ్‌లో స్థిరపడితే ఎంతో బాగుంటుందన్నారు. మేజిక్ బస్ లివర్‌హుడ్ సెంటర్ కో-ఆర్డినేటర్ త్రినాథ్ ప్రసంగిస్తూ ఈ జాబ్ మేళాలలో లైఫ్ స్కిల్స్ బెసడ్ ఎంప్లాయిమెంట్ లింకేడ్ ప్రొగ్రామ్‌ను నిర్వహిస్తున్నామని,ఇందులో 8 వారాల కోర్సు ఉంటుందని,ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ కోర్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జి. వినయ్‌కుమార్, జి.మహేందర్, వై.జస్వంత్‌కుమార్,ఎం.మహేష్‌బాబు,ఎస్. శ్రవణ్,ఏ. గౌతమ్,బస్ ఇండియా తరపున చంద్రకాంత్,ఇంతియాజ్,షానవాజ్,సంజన నిరుద్యోగ యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్

# స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యూ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మాలోతు చందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో పిడిఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగానే ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ విడుదల చేస్తామని, మెస్ ఛార్జీలు పెంచుతామని, మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని చెప్పి అధికారంలో వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కి విద్యార్థులను మోసం చేసిన కీర్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.కార్పొరేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, మార్కులు,ర్యాంకుల పేరుతో విద్యార్థుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకోకుండా ఒత్తిడికి గురిచేస్తూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ ప్రత్యక్షంగా విద్యార్థుల చావులకు కారణమవు తున్నారన్నారు.రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలన్నారు.కార్యక్రమంలో పులి రాఖి, కామళ్ల ఉమేష్, ఉదయ్,శ్రీను పాల్గొన్నారు.

# వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్టు




హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సిఐ చరమందరాజు తెలిపారు.ఆదివారం సిఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన నాగుల్‌మీరా, వీసా గోపి, షేక్ అక్బర్‌లు ఒక టీంగా ఏర్పడి తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్‌గా చేసుకుని హుజూర్‌నగర్,మఠంపల్లి మండలం సుల్తాన్‌పురం తండాలో దొంగతనాలకు పాల్పడ్డారు.నిందితుల వద్ద నుండి రూ.2లక్షల 30వేల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా నిందితులు గతంలో కోదాడ, కోదాడ మండలం,అనంతగిరిలో కూడా దొంగతనాలకు పాల్పడ్డట్లు తెలిపారు.కార్యక్రమంలో మఠంపల్లి ఎస్ఐ బాబు,ఏఎస్ఐ బలరాంరెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః విద్యార్థులకు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆదర్శ పాఠశాలల డిప్యూటీ డైరక్టర్ నెల్లూరి దుర్గాప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని మోడల్ పాఠశాల,కళాశాలలో వార్షిక దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు



గురువుల పట్ల, సమాజం పట్ల మంచి వైఖరి కలిగి ఉండాలన్నారు. మోడల్ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా మంచి ప్రతిభను కనబరిచి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు పార్టీ సమావేశంలో విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను పంచుకున్నారు.కళాశాల పేరును నిలబెడతామని, లక్ష్యాను చేరుకుంటామని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ క నబరిచిన విద్యార్థులను దుర్గప్రసాద్ అభినందించి మెమొంటోలు అందచేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో గొంతి విప్పి మాట్లాడుతూ అలుగుబెల్లి నర్సిరెడ్డి




సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః సమస్యల పరిష్కారం కొరకు శాసనమండలిలో గొంతు విప్పి మాట్లాడుతానని ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల కొరకు పోరాటం చేశానన్నారు. మళ్ళీ ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. 16 సంఘాల మద్ధతుతో మీ ముందుకు వస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్, టిజిజెఎల్ఏ, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు ఆర్ రామనర్సయ్య, పుప్పాల వీరన్న, సిహెచ్ బిక్షం, కె శ్రీనివాస్, జి వెంకటేశ్వర్లు, ఎం పూర్ణచంద్రరావు, ఎన్ సోమయ్య, ఎస్ అనిల్‌కుమార్, జె యాకయ్య, పి శ్రీనివాస్‌రెడ్డి, జి వెంకటయ్య, బి ఆడం, ఎన్ నాగేశ్వరరావు, బి రమేష్, సిహెచ్ రమేష్, డీ లాలు, కె పాండురంగచారి, కె జ్యోతి, సిహెచ్ వీరారెడ్డి, బి పాపిరెడ్డి, ఏ జనార్ధన్‌రావు, సాంబయ్య, ఆర్ సీనయ్య, ఆర్ శీను, ఏ సీనయ్య, కరుణాకర్ రెడ్డి, దయాకర్, రాంజీ, ఆనంద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి వేడుకలకు ఆహ్వానం



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో నెలకొని ఉన్న చారిత్రక శివాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలు, శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దంపతులు హాజరు కావాలని నిర్వాహకులు ఆహ్వానం పలికారు. ఆదివారం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో ఆలయకమిటి చైర్మన్ గవ్వ వెంకట కృష్ణారెడ్డి ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో రాపర్తి మహేష్ కుమార్, జెర్రిపోతుల బిక్షం, దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యక్షులుగా గాంధీ, దయాకర్‌ల నియామకం



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా సూర్యాపేట పట్టణానికి చెందిన వ్యాపారవేత్తలు తప్పీ గాంధీ, బజ్జూరి దయాకర్‌లు నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం సూర్యాపేట జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి పేరూరు అశోక్, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, మాజీ అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, మాజీ ప్రధాన కార్యదర్శి బండారు రాజా, కోదాడ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం.

సూర్య

24-02-2025 సోమవారం

# బీఆర్‌కే కన్వెన్షన్ హాల్ ప్రారంభం

## – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని నూతన హంగులతో ఏర్పాటు చేసిన బీఆర్‌కే కన్వెన్షన్ హాల్‌ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. బి.ఆర్.కె కన్వెన్షన్ హాల్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సన్నాయిస్వరాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బీఆర్‌కే కన్వెన్షన్ హాల్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసిన యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కన్వెన్షన్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు వినతి అందజేత



కోదాడ, మేజర్‌న్యూస్ : విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కోదాడకు వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్సి, ఆరోగ్య భద్రత పథకం అమలు చేయాలని, విశ్రాంత ఉద్యోగుల సంఘం కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా మార్చి లో రాష్ట్రస్థాయిలో నిర్వహించే పెన్షనర్ల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు రావాల్సిందిగా కోరినారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి తుమ్మల వీలైనంత తొందరలో పెన్షనర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు. రాంబాబు, కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

**నూతన జంటను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల**



కోదాడ మున్సి పాలిటీ మాజీ కౌన్సిలర్ బత్తిని హనుమంతరావు కుమారుడు వివాహం ఇటీవల జరిగిన సందర్భంగా ఆయన నివాసానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రావు నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 నుండి మార్చి 2వ తేదీ వరకు మేళ్లచెర్వులో

# మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు

### – బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయం

### – భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులలో నిమగ్నమైన ప్రభుత్వ యంత్రాంగం







మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో వేంచేసియున్న ఇష్ట కామేశ్వరీ సమేత శ్రీ స్వయభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహిస్తున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం కూడా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంబిరెడ్డి, ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఈ నెల 26 నుండి మార్చి 2వ తేదీ వరకు ఐదు రోజుల వరకు మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 26న మహాశివరాత్రి రోజున ఉదయం స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, రాత్రి స్వామివారి కళ్యాణం (గురువారం తెల్లవారుజామున), 27న ఉదయం స్వామివారికి రుద్రాభిషేకములు, ఔపాసన, బలిహరణ, పుష్పాలంకరణ, మహానివేదన భక్తులకు తీర్థప్రసాదాలు, భజన, కోలాట కార్యక్రమాలు, 28న స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు అమ్మవారికి కుంకు మార్చన, ఔపాసన, బలిహరణ, రథోత్సవము, మహా నివేదన, తీర్థప్రసాద వినియోగం, మార్చి 1వ తేదీన స్వామివారికి అభిషేకములు, అమ్మవారికి కుంకు మార్చనలు, మహానివేదన, నీరాజన మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం, 2వ తేదీన స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకు మార్చనలు, పూర్ణాహుతి, వసంతోత్సవము, త్రిశూల తీర్థము, మంగళనీ రాజన మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం, అమ్మవారికి వడి బియ్యం మహోత్సవము, పవళింపుసేవ వంటి పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించ నున్న ఎద్దుల పందేముల, కబడ్డీ పోటీలకు విజేతలకు దాతల ద్వారా దేవాలయం నందు బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందని వారు తెలిపారు. మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెడల్పు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. పచ్చదనం కోసం డివైడర్ మీద మొక్కలు నాటుతున్నారు. సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి కళ్యాణ రోజున పీటలమీద కూర్చునే భక్తులు రూ.2 వేలు, లింగోద్భవ అభిషేకములో పాల్గొనే భక్తులు రూ.2 వేలు చెల్లించాలని ర శీదు పొందాలని వారు తెలిపారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## అంగరంగ వైభవంగా

# శ్రీ లింగబసవేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### పాల్గొన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి





బీబీనగర్, మేజర్‌న్యూస్ : జిల్లాలోనే అతి ప్రసిద్ధిగాంచి శ్రీ లింగబసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, ఆలయం ప్రధాన అర్చకులు రాంసింగ్, పుణ్యసింగ్, వేద పండితులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్చరణల మధ్య శ్రీ లింగబసవేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభంగా జరిగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోళి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య, మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు అల్వా గోపాల్ రెడ్డి, ఆలేటి బాలరాం, నడికుడి వెంకటేష్, వంటల శ్రీశైలం, భాస్కర్, సుజాత, మాజీ ఎంపీటీసీ బొమ్మగొని బస్వయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు అల్వా రామకృష్ణా రెడ్డి, రామ్ కొండల్, తంతరపల్లి, ప్రదీప్ గౌడ్, నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, ఎర్రబోతు శ్రీనివాస్, నర్సింగ్‌రావు, బద్దం బిక్షపతి, కిషోర్ రెడ్డి, శ్రీకాంత్, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.